విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 21 నవంబర్, 2023 — 8 పేజీలు

మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-రాజంపేట : సామాన్య ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎగువగడ్డ ప్రాంతంలో ఆయన పర్యటిస్తూ ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను అంటూ అనేక రకాలుగా పేదల నడ్డి విరుస్తూ పన్నులు రాబడుతున్న వైసిపి ప్రభుత్వం కనీసం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయలేని దీనస్థితిలో ఉందని విమర్శించారు. ఇటీవల సుద్దగుంతల ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడం వలన విద్యుదాఘాతానికి గురై పారిశుద్ధ్య కార్మికుడు మరణించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. వెంటనే ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ గోడ లేదా కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో ఎస్పీ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర -కడప : నగరంలోని ప్రఖ్యాత పెద్ద దర్గా ఉరుసు నేపథ్యంలో నగరానికి పెద్ద ఎత్తున భక్తుల రానుండటంతో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా మెరవణి ఊరేగింపు జరిగే ప్రాంతాల్లోని వివిధ కూడళ్లలో మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో పబ్లిక్ సేఫ్టీకి తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులకు, దర్గా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. మెరవణి ఊరేగింపు జరిగే రూట్ లోని ప్రాంతాలను పరిశీలించారు. పెద్ద దర్గా నుండి మాసాపేట సర్కిల్ వద్ద నున్న చిన్న దర్గా, మాచుపల్లి బస్ స్టాండ్, ఆకుల వీధి, సెవెన్ రోడ్స్, గోకుల్ సర్కిల్, పాత వన్ టౌన్ పి.ఎస్ సర్కిల్, బి.కె.ఎం స్ట్రీట్, మండి బజార్, బళ్ళారి రోడ్‌లను పరిశీలించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. మెరవణి ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ సేఫ్టీ ని దృష్టిలో పెట్టుకుని ఉన్న లోపాలను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ గుర్తించి పోలీస్ అధికారులకు, దర్గా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. అనంతరం పెద్ద దర్గా ఉరుసు సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్.పి కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కడప నగరం లోని పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కడప డి.ఎస్.పి ఎస్.ఎం.డి షరీఫ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, పోలీస్ అధికారులు జిల్లా ఎస్.పి వెంట ఉన్నారు.

జగనన్న లేఔట్‌ను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లె జగనన్న లేఔట్ ను ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. సోమవారం సంబేపల్లి మండలం నారాయణ రెడ్డి గారి పల్లె జగనన్న కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.... వినియోగదారుల సౌలభ్యం మరియు సౌకర్యం కొరకు నియోజకవర్గంలోని ఒక పెద్ద జగనన్న లేఅవుట్ కాలనీలో 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయడం బహుశా రాష్ట్రంలోనే ఇదే ప్రథమం అన్నారు. విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు నిమిత్తం స్థలం కేటాయించిన ఐదు నెలల్లోగా ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై విద్యుత్ శాఖ అధికారులను అభినందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అనుకున్న మేర లక్ష్యాలను సాధించడంలో విద్యుత్ శాఖ బాగా పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కనెక్షన్లు, వినియోగదారుల కనెక్షన్లకు సంబంధించి స్పందనలో ఏవైనా అర్జీలు వచ్చిన వెంటనే విద్యుత్ శాఖ వారు స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారని... ప్రభుత్వ ఆశయాలను సఫలం చేసేలా మరింత బాగా పనిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. మున్సిపల్ శాఖ పరిధిలో ఈ కాలనీలో ఏర్పాటు చేసిన 1000 వీధిలైట్లను కూడా నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కాలనీ ఒక మంచి సిటీ లాగా రూపుదిద్దుకుంటుంది. ఇందులో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం తీసుకువచ్చాం. ఇంకను అవసరమైన మౌలిక వసతులు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. ఈ కాలనీకి శాశ్వత నీటి వసతికి గాలివీడు నుంచి నీటి సరఫరాకు ఎమ్మెల్యే చొరవతో మున్సిపల్ కౌన్సిల్లో ప్రతిపాదించడం కూడా జరిగిందన్నారు. అనంతరం శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాయచోటి రెస్కో లో ఉన్నప్పుడు ఒక లైన్ లాగాలంటే ఎన్నో ఇబ్బందులు ఉండేవి. ఒక ట్రాన్స్ఫార్మర్ తెచ్చుకోవాలంటే ఎద్దుల బండిలో తెచ్చేవారు. ఇప్పుడు దాదాపుగా అడిగిన ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ పెట్టగలుగుతున్నాం. రాయచోటి నియోజకవర్గంలో మొత్తం 15 వేల కనెక్షన్లు ఉంటే... వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నాలుగున్నర సంవత్సరాలలో 6 వేలకు పైగా కనెక్షన్లు ఇవ్వగలిగామన్నారు. ప్రజలకు ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మనమందరం కలిసి కృషి చేద్దామని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు నివ్వడానికి కృషి చేస్తున్న ఎస్ఈ, ఈఈలు, డిఈలు, ఏఈలు, విద్యుత్ శాఖ ఓఎస్డీకి అభినందనలు తెలుపుతున్నామన్నారు. రాబోయే రోజులలో మరొక పది ఉప కేంద్రాలను ఏర్పాటుకు కూడా కృషి చేస్తున్నాం. ముఖ్యంగా పట్టణంలో ఇండోర్ ఉంటే బాగుంటుందని కోరారు. ఇందుకు కలెక్టర్ గారి సూచనల మేరకు స్థలాలను కూడా గుర్తించాం. అరవీడు, చీమలచెరువు పల్లెలలో స్థలాలను కూడా స్వాధీనం చేశాం. వీటన్నిటిని త్వరగా పూర్తిచేసేందుకు చొరవ చూపాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, ఎంపీపీ ఏ. నాగలక్ష్మి, జడ్పిటిసి జి. కవిత, ఎంపీటీసీ డి. రాజకుమారి, సర్పంచ్ పి. అలివేలమ్మ, విద్యుత్ శాఖ డిఈ చంద్ర శేఖర్ రెడ్డి, ఓఎస్డి శ్రీనివాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమం, అభివృద్ధే జగనన్న ధ్యేయం

డిపూటీ సీఎంలు నారాయణస్వామి, అంజాద్ బాష, మంత్రి విడదల రజని, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : వైయస్సార్ కడప జిల్లా మైదుకూరులో సామాజిక సాధికార యాత్ర విజయవంతంగా సాగింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా జనం తరలివచ్చారు. కేసీ కెనాల్ మీదుగా కార్ల ర్యాలీ జరిగింది. మధ్యాహ్నం 3.45 నిమిషాలకు ప్రొద్దుటూరు రోడ్‌లో అశేష జనవాహిని మధ్య, స్థానిక ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. సభలో ఎంపీ అవినాశ్‌రెడ్డి, డిప్యూటీ సీఎంలు అంజాద్‌భాషా, నారాయణస్వామి, మంత్రి విడదల రజని, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లతో పాటు వివిధ కార్పొరేషన్ల నాయకులు, జెడ్పీ ఛైర్మన్, జెడ్పీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, అంజాద్ బాష మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అక్కున చేర్చుకుని, వారి స్థాయిని పెంచేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబు తన హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఎంత చులకనగా చూశారో, ఎన్ని అవమానాలు చేశారో చూశామని ఎన్నికల కోసం చంద్రబాబు చెబుతున్న మాయమాటలు నమ్మితే నిండా మునగుతామన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరని ఇప్పుడు జగనన్న ప్రభుత్వంలో ఏకంగా ఉపముఖ్యమంత్రిగా ఒక మైనార్టీ ఉన్నాడన్నారు. మైనార్టీ సామాజికవర్గానికి అనేక రకాలుగా ఎంతో మేలు చేసిన జగనన్నను మళ్లీ గెలిపించుకోవడం మన బాధ్యత, కర్తవ్యమన్నారు. ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మన బతుకులు బాగుంటాయి. మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. మంత్రి విడదల రజని మాట్లాడుతూ జగనన్న కటౌట్ పెడితేనే ఇంత మంది తరలివచ్చారంటే.. ఆయనపై మీకెంత అభిమానం ఉందో అర్థమవుతోందని మంత్రి విడదల రజిని అన్నారు. కడపలోని ప్రతి గడప గర్వపడేలా నాడు వైఎస్సార్, నేడు జగనన్న పాలన ఉందన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి చరిత్రను తిరగరాసారన్నారు.మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు 2014 ఎన్నికల్లో ఏం హామీ ఇచ్చారు.. గెలిచాక ఏం చేశారు. 2019 ఎన్నికల్లో జగన్ ఏం హామీ ఇచ్చారు. ఏం చేశారనేది ప్రజలు ఆలోచించుకోవాలని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు గెలిచాక ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఏనాడైనా పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జూపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.64వేల కోట్లు దోపిడీ

పులివెందుల స్టేషన్‌లో జగన్‌పై ఫిర్యాదు

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నాలుగున్నరేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్ సుమారు లక్షా 64వేల కోట్లు దోపిడీ చేశారని భారత చైతన్యయువజనపార్టీ అద్యక్షుడు రామచంద్రయాదవ్ ఆరోపించారు. ఆ మేరకు ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక్కచాన్సు అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. జగన్ పాలనలో ఏ ఒక్క రంగం కూడా అభివృద్ధి చెందలేదన్నారు. 2019లో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన జగన్ రైతాంగం, యువత, మహిళల ఇలా ఏ ఒక్కరికీ న్యాయం జరుగలేదన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు నాంది పలికారన్నారు. జగన్ తన రాజకీ,ం అధికారం కోసం దుర్మార్గానికై పాల్పడుతున్నా రన్నారు. తనకు అడ్డువస్తే బాబాయ్ ఆ తర్వాత ఎవరైనా హత్య చేయించుకకు జగన్ వెనుకాడరన్నారు. తల్లిచెల్లిని పట్టించకోకవ ోవడంతో వారు పొరుగు రాష్ట్రాలకు వెళ్లారన్నారు. ఇప్పటికైనా జగన్ అరాచకాలను తరమి కొట్టేందుకు ప్రజలల్లో మార్పు రావాలని తాను కోరుకుంటున్నట్లు రామచంద్రయాదవ్ వెల్లడించారు.

విద్యార్థికి ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం లోని రాజు హై స్కూలుకు చెందిన నందిమండలం శివ ధరణి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను, బి.సి. సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో బి.సి. సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్ మరియు రాజు హై స్కూలు కరస్పాండెంట్ పార్వతమ్మ మెమెంటో మరియు పారితోష కం ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యలో బాగా రాణిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు మెమోంటోలు, పథకాల ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు హై స్కూలు ప్రధానోపాధ్యా యులు నర్సింహులు, బొజ్జా ఓబయ్య, బి.సి. సంక్షేమ వేదిక నాయ కులు చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆలూ రు వెంకట సుబ్బ య్య, బి.సి.జిల్లా నేత గంగాధర్ యాదవ్, నాయి బ్రాహ్మణ సం ఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోయలకుంట్ల శ్రీనివాసులు, చేనేత విభాగం కడపజిల్లా అధ్యక్షులు కల్లేపల్లి వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సురేంద్ర, రిహాన, ధనలక్ష్మీ, మహేశ్వరి, భారతి, రాజ్యలక్ష్మి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోపాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : కార్తీక మాసం లోని ప్రతిరోజు ఏదో ఒక విశే షంతో కూడి యున్నదని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ ఆదర్శ్ రెడ్డి అన్నారు. మండలం లోని పెన్నా నది ఒడ్డున వెలసిన శివాలయంలో కార్తీక మాసంలో వచ్చే గోపాష్టమి సందర్భంగా గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాష్టమి దీపావళికి అనంతరం ఎనిమిదో రోజున వస్తుందని.కార్తీక శుద్ధ అష్టమి, దీన్నే గోపాష్టమి అని విశేషంగా పిలుస్తారన్నారు.

అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం : జడ్పీటీసీ బాలయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో అభి వృద్ధి పనులు కొన సాగా లన్నా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఉందని ఇందుకోసం జరగనున్న ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యు లు తమ్మిశెట్టి బాలయ్య కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని చిర్రాజుపల్లె గ్రామ సచివాల య పరిధిలో జరిగింది. ఈ సందర్భం గా జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును గుర్తించి ప్రతి ఒక్కరు సీఎం వైఎస్ జగన్‌కు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో రంతుల్లయ్య, గ్రామ సర్పంచ్, ప్రజలు, సచివాలయ ఉద్యోగు లు, వాలంటీర్లు పాల్గొన్నా రు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వీరబల్లి: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అందువల్ల నేరాలను కట్టడి చేయచ్చునని రాజంపేట ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పుత్తవాండ్ల పల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సిరిగిరి శ్రీనివాసులురెడ్డి 2.5 లక్షల ఆర్థిక సహాయంతో ప్రధాన రహదారుల్లో పోలీసులు ఏర్పా టు చేసిన తొమ్మిది సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ,శాంతి భద్ర తలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడతా యని తెలిపారు. అనంతరం దాత కుల్లాయిరెడ్డిని రాయవోటి రూరల్ సీఐ తులసిరామ్, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, గాలివీటి వీరనాగి రెడ్డి,వి.ఆర్డీఎస్ సురేంద్రరెడ్డి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శివరాం,ఎస్సై చంద్రమోహన్, నాగూర్ రెడ్డి, పురుషోత్తమ రెడ్డి,అనీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శైవక్షేత్రాలు .. పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పులివెందుల: పులి వెందుల నియోజకవర్గ పరిధి లోని అన్ని శైవ క్షేత్రాలకు సోమ వారం భక్తులతో కిటకిటలాడా యి. మంగళవారం నుంచి కార్తీకమాస ఉత్సవాలు ప్రారం భం కావడంతో శివాలయాలన్నీ దేదీప్యమానంగా ప్రకాశిం చాయి. వేకువ జామున నుంచే శివాలయాల వద్ద భక్తులు దీపాలను వెలిగిం చారు. కార్తీక మాసం ముగిసే వరకు ప్రతి సోమవా రం శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకా లు చేయించి మొక్కులు తీర్చుకోవ డం భక్తులకు అలవాటు. ఈ మాసంలో అయ్యప్ప, శివయ్య మాల ధారణ చేయడంతో శివాలయాలు కిక్కిరిస్తాయి. పులి వెందుల పట్టణంలోని శివాలయం, మండల పరిధి లోని కణంపల్లి సమీపంలో వెలసిన శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం. అదేవిధంగా పులివెందుల మండ లం నల్లపురెడ్డి పల్లె సమీపంలో వెలసిన పంచలింగాల కోన, ఈ కొత్తపల్లె సమీపంలోని కోనగబేశ్వర స్వామి క్షేత్రం, గుండాల కోన, అదేవిధంగా వేముల మండలం నల్లచెరువు పల్లి సమీపంలో మోహనగిరిపై వెలసిన మోపూరు భైరవేశ్వర స్వామి క్షేత్రం, సింహాద్రిపురం మండలం రావుల కొలను సమీపంలో వెలసిన శ్రీ భానుకోట సోమేశ్వరాలయం, అలాగే తొండూరు మండలం ఊడవ గండ్ల సమీపంలో వెలసిన కన్యకచెలిమి , వేంపల్లి మండలం పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన గవి మల్లేశ్వరాలయం, చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో వెలసిన శివాలయం, లింగాల మండలం పార్లపల్లె సమీపంలో వెలసిన కోన మల్లేశ్వరాలయం తదితర శివాలయాలు భక్తుల కోలా హలం కన్పించింది. రోజున లక్ష దీపారాధన చేయడం పరిపాటి. ఇక చివరి సోమ వారం రోజున ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు. భక్తుల కాలక్షేపం కోసం ఆయా శివాలయాల వద్ద పౌరాణిక రంగస్థలం నాటక ప్రదర్శ నలు, హరికథ కాలక్షేపం తదితర కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు. ఏడాది పొడవునా కష్టాల నుంచి గట్టెక్కించి కాపాడా లని, కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపునకు కూడా రాకుండా ఉండాలని భక్తులు శివయ్యను వేడుకుంటారు. అంతా మేలు జరగాలని ఆశిద్దాం.

ముఖ్యమంత్రి జగన్‌ను మరోసారి గెలిపిద్దాం

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ మరోసారి గెలిపిద్దామని వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణ పరిధి లోని మిస్సమ్మ బంగ్లా సచివాలయ పరిధిలో సోమవారం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రూ.37 కోట్ల సంబంధించిన అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించి అనంతరం ఆయన జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ జగన్ తోనే సాధ్యమ న్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకా లను అందజే యడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగన్ చేపట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలకు బ్రహ్మరం దం పడుతున్నా రన్నారు. కావున జగన్ను మరో సారి ముఖ్యమంత్రిగా గెలిపిం చుకోవాల్సిన అవసరం ఎంతై నా ఉందని ఆయన పేర్కొన్నా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్. జెసిఎస్ కన్వీనర్ పార్లపల్లె కిషోర్., సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్ సలీమా, ఖాదర్ భాష, గాజుల శైలజ , రవి పార్టీ నాయకులు రసూల్,ఏర్వా వెంకట్ సుబ్బ య్య, సిద్ధ య్య, సోపాల్ వీర,బ్యాటరీ ప్రసాద్, ఐటీఐ సాయి, కొంగన పల్లి రవి ఒబులేష్, పల్లి,షుకూర్, షబ్బీర్, గంగిరెడ్డి,నాయుడు, ఆకుల సుభాష్, సచివాలయం కన్వినర్ లు ,జయ చాగలేటి , గూడూరు జగన్, బాబ్జీ,గృహ సారథులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-గాలివీడు: రాయలసీమ ప్రాంతం మొత్తం కరువు ప్రాంతంగా ప్రకటించా లని, రాయలసీమలో రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కరువు పర్యటనను గాలివీడు మండ లంలోని వెలిగల్లు ప్రాజెక్టు వద్ద నుండి ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడు తూ రాయలసీమ ప్రాంతంలో నేటి వరకు అధికార పార్టీ ప్రారంభోత్స వాలతో హార్బాటాలు చేస్తున్నారు తప్ప రాయలసీమ ప్రాంత అభివృద్ధి, వలసలు, రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశా రు. ఈ కార్యక్రమం లో రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భాష, సత్యసాయి జిల్లా కార్యదర్శి నాగన్న, రాయల సీమ మహిళా సంఘం రాష్ట్ర నాయకులు తస్లీమ్, లక్ష్మీదేవి, సత్యసాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగులమ్మ, సుగుణమ్మ, రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన టీడీపీ జెండా ఎగరాలి : చమర్తి



విశాలాంధ్ర-రాజంపేట : సోమవారం పట్టణం లోని జగన్ రాజు పార్లమెంటు క్యాంపు కార్యాల యం నందు శవనవారి పల్లె గ్రామ పంచాయతీ సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు ఆధ్వర్యంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును శాలువాతో సత్కరించి, గజమాలతో ఘనంగా సన్మానించారు. నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బాబు అడుగుజాడల్లో నడుస్తూ...ప్రతి ఒక కార్యకర్త బాధ్యతను భుజస్కం ధాలపై వేసుకొని పార్టీ కోసం కలిసికట్టుగా గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం జెండాను నిలబెట్టాలని అన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక కార్య క్ర మాన్ని చేపడుతూ ముఖ్యంగా ఓటర్ వెరిఫికేషన్ బూత్ స్థాయి నుంచి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. రాబో యే ఎన్నికల సంగ్రామంలో టీడీపీ శ్రేణులు ఏకమై నారా చంద్ర బాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్ల మెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పూరు సుబ్రహ్మ ణ్యం నాయుడు, చంద్రబాబు నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు, ఎం.పి.టీ.సీ సురేష్, మహేష్ నాయుడు, నారాయణ నాయుడు, వెంకట నరసయ్య, గంగాధర్, రాజా, సుబ్బరాయుడు, అంజి, పాపయ్య, వెంకటాద్రి, రవీంద్ర పాల్గొన్నారు.

అమ్మవారిని తాకిన సూర్య కిరణాలు

విశాలాంధ్ర-పులివెందుల: వైయస్సార్ జిల్లా ముద్దనూరు మండ లం కొట్టాలపల్లి గ్రామం లో వెలసిన గంగమ్మ తల్లి ఆలయంలో సోమవారం సూర్య కిరణాలు అమ్మవారిని తాకాయి. ఏటా కార్తీక మాసంలో సూర్య కిరణాలు అమ్మవారి తాగడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తు లు తెలిపారు. అయితే సూర్యుడు ఉత్తరాయ ణం నుండి దక్షణాయను పయనం అవుతున్న నేపథ్యంలో కిరణాలు అమ్మవారిని తాకి ఉంటాయని గ్రామస్తులు వెల్లడించారు. ఏది ఏమైనా సూర్యకిరణాల అమ్మవారిని తాకడం ఎంతో అదృష్టమని గంగమ్మ తల్లి ఇలవేల్పు భక్తులు ఈ సందర్భంగా వెల్లడించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్ట ణంలో వారంరోజుల పాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగి శాయి. భారత తొలి ప్రధాన నెహ్రూ జయం తిని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీన గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని అహోబి లాపురం, సత్రంబడి, వెంకటప్ప పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వకృత్వం పోటీల ను నిర్వహించారు. ఈ పోటీల విజేతలకు సోమవారం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ఈ వారోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ లైబ్రేరియన్ అభినందనలు తెలిపారు.

కోట్లాది రూపాయలతో పంచాయితీ అభివృద్ధి: సర్పంచ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయితీలో కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరిగిందని పంచాయితీ సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు సచివాలయం వద్ద (వై ఏపీ నీడ్ జగన్ సీఎం ఎందుకు కావాలంటే) కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగింది. పంచాయితీలో 27 కోట్ల 19 లక్షల 69 వేల 817 రూపాయలతో చేసిన అభివృద్ధి పనులు తెలియడానికి నేమ్ బోర్డును జడ్పిటిసి రత్న మ్మ, సర్పంచ్ చంద్రశేఖర్, గిరిజన సంఘం నాయకులు చంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పించిందన్నారు.మహిళా సాధికార తకు పెద్దపీట వేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి సిహెచ్ నాగార్జున రావు, పంచా యితీ సెక్రెటరీ మహేష్, మాజీ సర్పంచి చలపతి, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో స్పందన సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు

విశాలాంధ్ర-రాయచోటి:స్పందన కార్యక్రమం ద్వారా అందజేస్తున్న ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ నేరుగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 82 ఫిర్యాదులు అందినట్లు ఎస్పి తెలిపారు. స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా అధికారులును ఆదేశించారు. ఫిర్యాదు దారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ మరియు టెలి కాన్ఫరెన్స్ లో వారి సమస్యలును అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

స్పందన సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

- జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో జగనన్నకు చెబుదాం "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. అర్జీల స్వీకరణలో జాయింట్ కలెక్టర్ తో పాటు కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, డిఆర్ డిఏ పిడి సత్యనారాయణ, స్పందన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో నిర్ణీత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందన కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

చంద్రబాబు వెంట ఎప్పుడు ప్రజా దీవెనలు ఉన్నాయి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల దీవెనలు ఆయన వెంట ఉన్నాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అజెండా తెలుగుదేశం పార్టీ నాయకుల పై కేసులు పెట్టడం. అభివృద్ధి మాత్రం ఆయన అజెండాలోనే లేదు రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుని కోట్లాది రూపాయలు తాడేపల్లి నివాసంలో ఖజానా నింపుకుంటున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. దేవుడు తెలుగుదేశం పార్టీ తరపున ఉన్నాడని అన్యాయం చేసిన వారు ఏదో ఒక రోజు దేవుని దర్బారులో తప్పకుండా శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగు యువత కార్యదర్శి మైనుద్దీన్ పాల్గొన్నారు.

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్:బీసీలు రాజంపేట పార్లమెంట్లో 60 శాతం ఓట్లు ఉన్న బీసీలకు ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో రాజం పేట పార్లమెంట్లో మూడు అసెంబ్లీల స్థానాలలో బీసీలకు అవకాశం ఇవ్వాలని బిజెపి ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్ డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బిసి రమణ, ఏపీ బిసి ఎన్ఆర్ఐ చైతన్య సమితి అధ్యక్షులు తురక వెంకటసుబ్బయ్య, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసాదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను చట్టసభలు నెడుతున్నారని, ఎస్సీ ఎస్టీలకు కల్పించిన విధంగానే బీసీలను కూడా గుర్తించి చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి లీగల్ సెల్ అధ్యక్షులు పల్లపు నాగర్జున, మాధవరం ఎంపీటీసీ డి శివయ్య, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:వర్షాభావ పరిస్థితులతో నియోజకవర్గంలోని గ్రామాలలో నెలకొంటున్న తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాయచోటి నియోజకవర్గంలో జరుగుచున్న గడపగడపకు మన ప్రభుత్వం, జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనుల ప్రగతిపై పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ శాఖ విభాగాలలో జరుగుచున్న అభివృద్ధి పనులపై ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ మరియు ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలోని అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. తాగునీటి పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించక పోవడంతో, మిగతా అభివృద్ధి పనులను చేయడానికి ముందుకు ఎవ్వరూ రావడం లేదని ఈ సందర్భంగా ఎంఎల్ఏ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయతీ రాజ్ అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం, ఎంపీ ల్యాడ్స్ పనులలో కూడా బిల్లుల చెల్లింపులలో ఆలస్యం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని ఇకపై ఎక్కడ ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. బిల్లుల చెల్లింపుల నివేదికలను ఆయన పరిశీలించారు. బిల్లుల చెల్లింపులలో నివేదికలే పనితీరు తెలుపుచున్నాయన్నారు. అత్యవసర పనులకు నిధుల మంజూరు విషయంలో వెనకాడవద్దన్నారు. రూ 5 లక్షల నిధులకు పైబడి ఉన్న నిధులలో అత్యవసర పనులకు ఎంతమేర అవసరం పడతాయో ఎస్టిమేషన్లు వేస్తే పనుల మంజూరుకు అనుమతులు మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్న కుమార్, పిఆర్ ఎస్ఈ ఎం దయాకర్, పిఆర్ డిఈ వెంకట్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ డిఈ లు శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఆయా శాఖల మండల ఇంజనీరింగ్ అధికారులు, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో సోమవారం కడప ఎన్టీఆర్ కూడలిలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఇన్చార్జి మాధవి, నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్రెడ్డి, హరిప్రసాద్ తదితరులు స్వీట్లు తినిపించుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ స్కాంలో బెయిల్ వచ్చిన నేపథ్యంలో కడప నగరంలోని పలు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ నేతలు సంబరాలు చేశారు. గుంతబజారులోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఇన్చార్జి మాధవి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం, ధర్మం ఎప్పుడూ గెలుస్తూనే ఉంటాయనడానికి చంద్రబాబుకు వచ్చిన బెయిలే నిదర్శన మన్నారు. భవిష్యత్తులో సుప్రీం కోర్టులో కూడా బెయిల్ వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును ఎవ్వరూ ఏమీ చేయలేరని మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి అవుతారన్నారు. చంద్రబాబుకు వచ్చిన బెయిల్ నూతన ఉత్తేజాన్ని నింపుతోందని, ప్రజల కష్టాలను అందరికి వివరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, నాయకులు జిలానీబాషా, ఎంపీ సురేష్ జనార్ధన్, రాంప్రసాద్, బొజ్జ తిరుమలేష్ జయకుమార్, పీరయ్య, సుబ్బరాయుడు యాదవ్, 44వ డివిజన్ ఇంచార్జ్ పఠాన్ కాజా పీర్ జింకాశీను, శివారెడ్డి, పార్వతి, ప్రణవతి, రామలక్ష్ముమ్మ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర సభలో పలువురు మంత్రుల ప్రసంగం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణంలో సోమవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రులు అంజాద్ భాష, నారాయణస్వామి, పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, వైద్యశాఖ మంత్రి విడుదల రజిని, మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి, జూపూడి ప్రభాకర్ , మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ , జ్యోతి పూజ వలన చేశారు. అనంతరం పలువురు మంత్రులు మాట్లాడుతూ నాలుగునరేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు మైనార్టీలకు చేసిన మేలు తెలియజేశారు, సభకు హాజరైన జనం చూస్తుంటే జగనన్నను మీ మనసుల్లో, వైయస్సార్ను మీ గుండెల్లో ఎంతగా ఆరాదిస్తున్నరో అర్థం చేసుకోవచ్చు నన్నారు. 2024లో మళ్లీ జగనన్న నాయకత్వంలో రాష్ట్రంలో వైసిపి గెలుపు తథ్యం అన్నారు. మైదుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి భారీగా తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలం,శేషమాంబపురం గ్రామపంచాయతీ, పాపరాజు పల్లె గ్రామంలో నూతన శ్రీ సీతారాముల దేవస్థానం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆలయ నిర్వాహకులు,గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు..పండితుల ఆశీర్వచనం అనంతరం, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీ అఘోరలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాయచోటి:శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని శ్రీ అఘోరలింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలు అందుకు న్నారు. ఈ సంందర్భంగా స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయ, ఆలయ ఈఓ రమణారెడ్డిలు తెలిపారు.

పుస్తకం జీవితాన్ని జీవితాన్ని మారుస్తుంది

విశాలాంధ్ర-పీలేరు: పుస్తకం మీజీవితాన్ని మారుస్తుందని పీలేరు ప్రెస్ క్లబ్ ప్రత్యేక అహ్వానితులు పఠాన్ జాకీర్ అన్నారు.నవంబర్ 14వ తేదీ నుండి జరిగిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం సోమవారం స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో జరిగింది. పై కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనానికి ఉన్నంత ప్రాధాన్యత మరేదేనికి లేదంటారు. జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల(మెయిన్) ప్రధానోపాధ్యాయులు రాచపల్లి సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిలే దేశ సంపదని విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రత్యేక ఆహ్వానితులు పఠాన్ జాకీర్, అధ్యక్షులు మల్లెల జాకీర్, ప్రధాన కార్యదర్శి జలకసూరి చంద్రశేఖర రాజు మాట్లాడుతూ గ్రంథాలయాల యొక్క ప్రాముఖ్యతను ఉదాహరణలతో వివరించారు. పీలేరు గ్రంథాలయ అధికారి అమర్నాథ్ మాట్లాడుతూగ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనాలు, రచయితల సందేశాలు నిర్వహించినట్లు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(మెయిన్) ఆంగ్ల ఉపాధ్యాయులు ప్యారూఖాన్ మాట్లాడుతూ పీలేరు గ్రంథాలయంలో సభ్యత్వం చేసుకోలేని పేద విద్యార్థులు తనను సంప్రదిస్తే సభ్యత్వ రుసుము తాను చెల్లిస్తానని అన్నారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విజేత విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా అధ్యక్షులు మురళీధర్ రాజు, పుస్తక నిక్షిప్త గ్రంథాలయ అధికారిని పి.మంజుల, స్వీపర్ ఎస్ ఫాతిమాబీ,జడ్పీ ఉన్నత పాఠశాల(మెయిన్) విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి నేతల ఆరోపణలు అవాస్తవం

మునిసిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి

విశాలాంధ్ర -రాజంపేట:మహిళా పక్షపాతి అయిన జగన్మోహన్ రెడ్డి పార్టీలో ఉంటూ తాను మహిళలను కించపరచాననడం అసత్య ఆరోపణలని మునిసిపల్ వైస్ చైర్మన్ మరి రవి అన్నారు. టీడీపీ మహిళా కార్యకర్త మిరియాల జ్యోతి తనపై ఆరోపించిన నిందలు ఖండిస్తూ సోమవారం ఆర్అండ్బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ" పేరుతో శనివారం మహిళా నాయకురాలు మిరియాల జ్యోతి ఆకుల వీధిలో ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించి ఓటీపి అడుగు తున్నారని స్థానిక మహిళ తన దృష్టికి తీసుకురాగా మున్సిపల్ వైస్ చైర్మన్గా తన వార్డులో జరుగుతున్న ఉదంతంపై ప్రశ్నించినందుకు తనపై లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కృష్ణారావు, రామ్మోహన్ నాయుడు, సౌమిత్రి, కౌన్సిలర్ న్యామతుల్లా, మిరియాల సురేష్, నరేష్ పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు రకాల పోటీలలో గెలు పొందిన విజేతలకు సోమవారం బహుమతుల ప్రదానం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యు లు తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులు తరచూ గ్రంథాలయాలను సందర్శించడం ద్వారా మనోవికాసాన్ని పొందాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను ప్రోత్సహించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డి, టీచర్ సుజన కుమార్‌తో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు జగన్నాథరెడ్డి, గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమాదేవి పాల్గొన్నారు.

విజేతలుగా ఎస్ఆర్ఆర్ఎం కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర–కమలాపురం : నగరంలోని సిఎస్ఎస్ ఆర్ మరియు ఎస్ ఆర్ఆర్ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాల చెందిన విద్యార్థులు జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వారోత్సవాల్లో భాగంగా పలు పోటీలు నిర్వహించారు. పోటీలలో కళాశాలకు చెందిన విద్యార్థులు. ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఒక్కొక్క అంశంపై పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పల్లా కృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయాలు తండ్రివలె ఆదేశి స్తాయి ,తల్లి వల్లే లాలిస్తాయి, గురువు వలె బోధిస్తాయి మరియు మిత్రుని వలె ఆదుకుంటాయి అని చెప్పారు .నేడు ఆధునికంగా వచ్చిన డిజిటల్ లైబ్రరీలు ఇంట్లో ఉండి ప్రపంచం మొత్తాన్ని చదవవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని గుండ్లకుంట శ్రీరాములు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని తెలంగాణను ఎలా అభివృద్ధి చేయాలో కాంగ్రెస్‌కు తెలుసునని అన్నారు. ఇక్కడ ప్రజల ఆకాంక్షలు తెలిసే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని, సిద్ధాంతాల ఆధారంగా నడిచే పార్టీ కాంగ్రెస్ అని గుండ్లకుంట శ్రీరాములు వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజల స్వప్నం నెరవేరలేదని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని గుండ్లకుంట్ల శ్రీరాములు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తారని శ్రీరాములు స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అఖండ విజయంతో గెలిపించాలని విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, చీకటి చార్లెస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు శాఖా గ్రంథాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయాధి కారి ఎన్.భాస్కర్‌రావు బహుమతులను అందచేశారు. విద్యార్థులకు పుస్తకాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లలు గ్రంథాలయా లకు వచ్చి చదవడం వల్ల ఎంతో విజ్ఞానం తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.మోహన్‌రెడ్డి, ముస్కిన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎంని చేద్దాం

విశాలాంధ్ర–రామాపురం: రాష్ట్రం బాగుండా లంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేద్దామని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి అన్నారు. ఆయన మండలం లోని సరస్వతి పల్లె గ్రామ సచివాలయం వద్ద సోమవారం జరిగిన ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అర్హత ఆధారంగా జగనన్న పాలనలో అందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చెందుతున్నా రన్నారు సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా జరిగిన సంక్షేమ పథకాలను తెలిపే ప్రగతి బోర్డును వారు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మాజీ ఎంపీపీ మండల వైసీపీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి వైసీపీ రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ సూరం వెంకట సుబ్బారెడ్డి జెడ్పిటిసి మాస్ అన్న వెంకట రమణ హౌసింగ్ ఏఈ ఎలక్ట్రిసిటీ ఏయి సర్పంచ్ మునీర్ భాష చంద్ర ఆదినారాయణ రెడ్డి సర్పంచ్ వెంకటరెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ ఓ పి ఆర్ డి ఉషారాణి పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎంని చేసుకుందాం

విశాలాంధ్ర–సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి–మడితాడు 2 సచివాలయం నందు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని సుండపల్లి వైసిపి నాయకులు అన్నారు. సోమవారం మడితాడు 2 సచివాల యంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు అవసరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజల వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ కుల,మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అంద జేసిన ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డిని 2024లో మరోసారి గెలిపించుకోవలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి. జడ్పిటిసి ఇస్మాయిల్. రహిమాన్ ఖాన్, నాగయ్య. వైసీపీ సీనియర్ నాయకులు బి ఎల్ నరసిం హారెడ్డి. మాజీ ఎంపిటీసీ చంద్రనాయక్, సల్మాన్. తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో డిఎంఈ పర్యటన

విశాలాంధ్ర–కడప : స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాలలో సోమవారం మధ్యాహ్నం నుంచి సాయం త్రం వరకు రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డివిఎస్ఎల్ నరసింహం విస్తృతంగా పర్యటించారు. కళాశాలకు విచ్చేసిన ఆయనకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖతో పాటు అన్ని విభాగాల హెచ్వోడీలు వైద్యులు ఘనంగా స్వాగతం పలికారు. డీఎంఈ డాక్టర్ డివిఎల్ నరసింహం ప్రిన్సిపల్ ఛాంబర్‌లో అన్ని విభాగాల హెచ్‌వోడీలతో సమావేశమయ్యా రు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ వరలక్ష్మి, డిప్యూటీ సూపరింటెం డెంట్ డాక్టర్ ఎం. సురేశ్వర్‌రెడ్డి, డాక్టర్ వై.శ్రీనివాసులు, హెచ్ఓడిలు డాక్టర్ వెంకట రాముడు, లక్ష్మీ సుశీల, డాక్టర్ శ్రీవాణి, పాల్గొన్నారు.

వనభోజనాల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర–సిద్ధవటం : సిద్ధవటం మండ లం భాకరాపేట సమీపంలో ఉన్న బెటాలియన్ సాయిబాబా గుడి దగ్గర కార్తీక సోమ వారం సంద ర్భంగా బలిజ సామాజిక కులస్తుల వనభోజనాల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం లో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు, జనసేన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతి కారి దినేష్, ఉమ్మడి కడప జిల్లా బలిజ సామాజిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. బలిజ సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని బలిజ కులస్తుల విద్యార్థులకు విద్యా సంస్థల్లో అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించడం లేదని ఆత్మీయ సమా వేశంలో పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్ర మంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, సీనియర్ నాయకులు కదిరి ప్రసాద్, పీవీఎస్ మూర్తి, టింబర్ డిపో శ్రీనివాసు లు కడప మహిళా అధ్యక్షురాలు, మురికి నాటి సునీత, తిరుమల హాస్పిటల్ ఎండి సురేష్ బాబు, పుత్త బాలయ్య, ఎం నాగరాజా పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందా లని డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని అంగడి వీధి మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ను ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ యదు భూషణ్ రాజుకు మంచి పేరు ఉందని ప్రజలకు దగ్గరవుతూ తన హాస్పిటల్‌ను దినదిన అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. అన్ని వసతులతో ఈ ప్రాంతంలో హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. డాక్టర్ యదు భూషణ్ రాజు మాట్లాడుతూ మా ఈ నూతన హాస్పిటల్ నందు బిపి షుగర్ టైఫాయి డ్ మలేరియా డెంగు అన్ని రకముల విష జ్వరాల్లో చూడ బడునని తెలిపారు. థైరాయిడ్ కీళ్ల నొప్పులు మైగ్రే న్ తలనొప్పి గ్యాస్ట్రబుల్ అన్ని రకముల వ్యాధులు చూడబడునని తెలిపారు. చిన్న పిల్లలకు ప్రత్యే కంగా చూడబడునని తెలిపారు. మా హాస్పిటల్‌లో డాక్టర్ ప్రతాప్ జనరల్ మెడిసిన్ డాక్టర్ గంగ ప్రసాద్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ అక్షిత, చంద్రశేఖర్, స్త్రీల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రముఖులు లైన్స్ క్లబ్ చిన్నప రెడ్డి, రంగనాథ్ రెడ్డి, ఇంతియాజ్, కొండారెడ్డి పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర–సిద్ధవటం : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి లు తెలిపారు. మండలం లోని జ్యోతి గ్రామపంచాయతీలో జ్యోతి సర్పంచ్ పి. సుబ్బమ్మ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రజల కోసమే సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి సచివాలయాలను ఏర్పాటు చేసార న్నారు. మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవడం వంటి మార్పులు జరిగాయన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ పథకాల దాష్ బోర్డు ను ఆవిష్కరించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, వైసీపీ మహిళా నాయకురాలు ఏకుల రాజేశ్వరి రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, జ్యోతి లక్ష్మి రెడ్డి, మూలపల్లి సర్పంచ్ ప్రతినిధి రాజుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం గెలిచింది

విశాలాంధ్ర–రామాపురం: జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదుని అక్రమంగా అరెస్టు చేశారు. సోమవారం ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో రామాపురం మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడమే తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో విజయభేరి మోగిస్తుందని తెలిపారు. 2024 ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రామ కృష్ణ గౌడ్. మహ బూబ్ బాషా, వంగిమల్ల నాగభూషణ్ రెడ్డి, ముప్పాల వెంకటరామ రాజు, అతక్ వల్లి. ఓబులేష్. సుభాన్ బాష పాల్గొన్నారు.

సామాజిక సాధికర సభకు తరలివెళ్లిన నేతలు

విశాలాంధ్ర– బ్రహ్మంగారి మఠం: మం డల పరిధిలోని గ్రామాల వారీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారిగా మైదుకూరులో జరిగిన సామాజిక సాధికర సభకు తరలివెళ్లారు. బ్రహ్మంగారి మఠం మండలం నుండి 14సచివాల యాల వారీగా జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్‌యాదవ్, కన్వీనర్ రాజా నాయుడు, సోమిరెడ్డిపల్లె సహకారపరపతి సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ భర్త మన్యం శంకర్‌రెడ్డి, వైకాపా నాయకులు ఉమాపతి భాస్కర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ జోగయ్య, సోమయ్య తో పాటు వివిధ గ్రామాల నాయకులు భారీగా తరలి వెల్లారు. ఈ సమావేశానికి మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అధ్యక్షతన సమావేశం విజయ వంతం అయింది.

జగన్ వెంటే ప్రజలు : చైర్మన్ హర్షవర్ధన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాష్ట్రానికి మరో మారు ముఖ్యమంత్రి చేయాలన్న తలంపుతో ప్రజలు ఉన్నా రని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగనన్న మరోమారు సీఎం కావడం తథ్యమని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి ఉద్ఘాటించారు. స్థానిక 6వ సచివాలయం పరిధిలో సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్ర మం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హర్షవర్ధన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరును వివరించడంతో పాటు మరోమారు వైఎస్ జగన్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరాన్ని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు పెన్నా రశీద్, కోకోకోలా గౌస్, ఎరికలరెడ్డి, కోఆ ప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నాయ కులు యూసఫ్, ఇస్మాయిల్‌తో పాటు కమీషనర్ జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు శాఖా గ్రంథాలయం నందు సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అట్లూరు మండల తహసిల్దార్ రవిశంకర్, మండల విద్యా శాఖ అధికారి విలియం రాజు సభాధ్యక్షులుగా జడ్పీ హైస్కూ ల్ ప్రధానోపా ధ్యాయులు అశ్వర్థరెడ్డి పాల్గొన్నారు. చిత్రలేఖ నం, వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రతి పోటీ నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు పాల్గొన్నా రు. హై స్కూల్ ఉపాధ్యాయు లు, శ్రీవిద్య యూపీ స్కూల్ ఉపాధ్యా యులు మరియు కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నా రు. అధికారులను శాలు వాలతో సత్కరించామని సుధాకర్ తెలిపారు.

కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు డి.మాతయ్య, నగర అధ్యక్షుడు ప్రసాద్ అంజనేయులు, ఆరిపుల్ల ఆధ్వర్యంలో సికె దిన్నె ఎమ్మార్వో ఆఫీస్ నందున కరపత్రాల విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, ఎంఎస్‌పి కడప నియోజ కవర్గ ఇన్చార్జి కె.మాతయ్య బాబు పాల్గొన్నారు. దీని ఉద్దేశం చి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ప్రపంచ వికలాం గుల దినోత్సవం డిసెంబర్ 4వ తారీఖున కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ నందున జరుగును. జిల్లాలోని వికలాంగుల పాల్గొని జయప్రదం చేయాలనికోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర అధ్య క్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడుడి మాత య్య నగర అధ్యక్షుడు ప్రసాద్, అంజి, ఆరిపుల్లా, బాబు, ఓబుల్ రెడ్డి భాష పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమంలో వ్యాస రచన, వక్తృత్వ మరియు చిత్ర లేఖనంలలో గెలిచిన విద్యార్థులకు పోరుమామిళ్ల లోని ఓ.ఎల్.యఫ్ బాలికల పాఠశాలలో 20వ తేదీన గ్రంథాలయ అధికారి ఆఫ్రిది ఆధ్వర్యంలో, జెవి వి జిల్లా కార్య వర్గ సభ్యులు ఖాసీం వల్లి, మరియు బహుమతుల దాత అధ్యాపకులైన చెన్నా రెడ్డి అలాగే హెడ్ మిస్ట్రెస్ చిత్తా ఆరోగ్య రాణి చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమములో విజయరాణి, బాబు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్పందన కార్యక్రమం లో జిల్లా కలెక్టరు ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ, ఈ నెల 6వ తేదీన మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సాయినాథపురం కొత్తకోట నివాసి మద్దెల సుబ్బరాయుడు భార్య మద్దెల స్మైలీ తన ఇంటికి పొజిషన్ పత్రం ఇవ్వాలని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వినతి పత్రం ఇచ్చారు. దీనికి సంబంధించిన క్రింది స్థాయి అధికారులు అధికార దుర్వినియోగం చేసి ప్రజలకు అన్యాయం చేయుట గురించి ఎ.పి. బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.బాల ఓబయ్య కడప నగరంలోని జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టరుని కలిసి స్పందన కార్యక్రమంలో వినతిపత్రా న్ని సమర్పించినారు. సోమవారంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల వద్దకు స్పందన కార్యక్రమంలో ఇస్తున్న ఫిర్యాదులను, క్రింది స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకొని బాధితుల కు న్యాయం చేయకపోగా, బాధితులకు ఇబ్బందులకు గురి చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, బలవంతంగా వారి నుండి వేలి ముద్రలు సేకరించి సమస్య పరిష్క రించబడినదని కలెక్టరు కి నివేధికను అందచేస్తున్నారని జిల్లా కలెక్టరు ని కలిసి ఫిర్యాదు చేశామన్నారు. జిల్లా కలెక్టరు వినతి పత్రం పరిశీలించి అధికార దుర్వినియోగం చేసిన అధికారులపై తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి.విజయ, మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ రవి, జిల్లా ప్రచార కార్యదర్శి సుధాకర్, మైదుకూరు మండల మహిళా మండలి అధ్యక్షురాలు సంతోషమ్ములు పాల్గొన్నారు.

ఎండిపోతున్న పంటలను కాపాడాలి

విశాలాంధ్ర - కమలాపురం : "ఎండిపోతున్న పంటలు" నిద్రపోతున్న ప్రభుత్వం అని కమలాపురం నియోజకవర్గ రైతు అధ్యక్షులు చాపాటి ప్రభాకర్ రెడ్డి జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పుత్తాఎల్లారెడ్డి జిల్లా రైతు కార్యదర్శి రమణారెడ్డి మండల రైతు అధ్యక్షుడు బొగ్గేటి రవీంద్రారెడ్డిలు అన్నారు. మండలంలో అరకొర వర్షాలతో సాగుచేసిన మినుము, బుడ్డ శేనగ పంటలు తీవ్ర వర్షాభావంతో ఎండిపోతున్నాయి ఉన్నారు. మైలవరం దక్షిణకాల్వ ద్వారా కమలాపురం మండలంలో సుమారు 11000 ఎకరాలకు పైగా ఆయకట్టు కలదు. మైలవరం దక్షిణకాల్వ నీరు ఇవ్వడం ద్వారా పంటలను కాపాడు కోవాలి అని ఆశించిన రైతులకు ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా నాయకుల చేతకానితనం గా వ్యవహ రిస్తున్నా రన్నా రు. ఆ పంటలను కూడా కాపాడుకో లేని పరిస్థితి. ఈ ప్రభుత్వం వ్యవసాయ సల హాదారులు నియమిం చడం లో ఉన్న నిబద్ధత రైతులకు సాగునీరు అందించడంలో లేదు అని వారు ప్రశ్నించారు. మైలవరం దక్షిణ కాలువ ద్వారా కమలా పురం చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించి ఎండి పోతున్న పంటలు కాపాడాలని కమలాపురం చెరువు ని నీటితో నింపడం ద్వారా నీళ్ళు ఆయకట్టు కింద ఉన్న 1100 ఎకరాలకు సాగు నీరు అందిం చడమే కాకుండా రాబోయే వేసవికాలంలో తీవ్ర నీటి ఎద్దడికి గురి కాకుండా చూడాలని వారు వివరించా రు. మైలవరం దక్షిణ కాలువ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంత కుముందే మంచి పత్రం అందజేయడం జరిగింది.

చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై సంబరాలు

కార్యాలయం వద్ద బాణాసంచా పేలుళ్లు- ఉత్సాహంగా మిఠాయిలు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ సోమవారం హైకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ఎర్రగుంట్లలోని పార్టీ కార్యాలయం ఎదుట ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసులో ఆరోపించి నట్లు షెల్ కంపెనీలు అనేవి లేవని తేలిపోయిం దన్నారు. పార్టీ ఖాతాలోకి డబ్బులు పడ్డాయనేది పచ్చి అబద్ధమని వాట్సప్ మెసేజ్ చాట్ అంతా బూటకమని స్పష్టమైందని వారు గుర్తుచేశారు. సత్యమేవ జయతే మరోసారి నిరూపిత మైందన్నారు. ఆలస్యమైనా సత్య మే గెలిచిందని చంద్రబాబు నీతి, నిజాయితీ వ్యక్తిత్వం మరోసారి సమున్నతంగా తల ఎత్తుకొని నిలబడిందన్నారు. నేను ఎప్పుడు తప్పు చేయను, చేయనివ్వను అంటూ చంద్రబాబు ఎప్పుడూ చెప్పేదే మరోసారి నిజమైందన్నారు. బాబుపై పెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసు జగన్ కోసం..జగన్ వ్యవస్థల ద్వారా బనాయించిందని బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా హైకోర్టు చేసిన వ్యాఖ్యల ద్వారా స్పష్టమైందన్నారు. ఈ సందర్భంగా శ్రేణులు పార్టీ పతాకాలు చేతబూని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్: ఎంపీపీ

విశాలాంధ్ర -చెన్నూరు: ఆంధ్ర రాష్ట్రానికి మా నమ్మకం నువ్వే జగనంటూ ప్రతిచోట వినిపిస్తోందని జగనే మళ్లీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏదో ఒక విధంగా ప్రభుత్వ పథకాన్ని అందిస్తూ ఆ కుటుంబానికి ఏడాదికి దాదాపు 3 లక్షల రూపాయల మేర ఆదాయాన్ని చేకూరుస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు మంచి చదువులు అందించాలని మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తపిస్తున్నాడని అందుకోసం పాఠశాలలను తీర్చిదిద్దడం, పిల్లల కోసం పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో సదుపాయాలను సమకూర్చడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న) దిలీప్ రెడ్డి, చెన్నూరు టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు రఘురామిరెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, కొండపేట సర్పంచ్ తుంగా చంద్రా యాదవ్, చెన్నూరు సర్పంచ్ కళ్యాణ్, బీసీ యువ నాయకులు నిత్య పూజయ్య, సచివాలయ కన్వీనర్ ఆరవేటి శ్రీనివాసరాజు, చంద్ర, రమణ, భాస్కర్, భూమి రెడ్డి పవన్ కుమార్ రెడ్డి (పండు భాయ్) పాల్గొన్నారు.

మసీదును ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వైయస్సార్ జిల్లా వేంపల్లి పంచాయతీ పరిధిలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన మసీదును సోమవారం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రారంభించారు. మసీదు అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని ఆయన ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసి రవి కుమార్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీ గాయత్రి, మండల కన్వీనర్ చంద్ర ఓబులరెడ్డి, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటుకున్న పాపిజెన్ని రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబుళాపు రం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున వివేకానంద సేవాశ్రమం నిర్మించిన వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామ కృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వం ప్రజలను, యువతను చైతన్య వంతులను చేసేందుకు ఆన్ లైన్ ద్వారా నిర్వహిం చిన ప్రతిజ్ఞా కార్యక్రమంలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నాడు. సామాజిక బాధ్యత కలిగిన పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి ఈ ప్రతిభ సాధించడం పట్ల ఫౌండేష న్ సభ్యులు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్.ఎం రవీంద్రబాబు ఆధ్వర్యంలో లైబ్రేరియన్ ఆఫ్రిది, జె.వి.వి నాయకులు దాదా పీర్, ఖాసీంవల్లి సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయలపై శనివారము వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన నాగమల్లేశ్వరి, జహీరున్ బి, షర్మిలతో పాటు పదిమందికి కన్సోలేషన్ బహుమతులను సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, సురేష్ కుమార్, జ్యోతి మహేష్ కుమార్, విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

అతివేగానికి ఆరు నెలలు జైలు శిక్ష

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు సోమవారం నిర్లక్ష డ్రైవింగ్ కారణంగా నిందితునికి ఆరు నెలల జైలుశిక్ష మరియు వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగింది. వివరాలలోకి వెలితే పుల్లంపేట మండలానికి చెందిన ఖాసిం సాహెబ్ భార్య చెప్పలి ఫాతిమా తన వాహనంతో నిర్లక్షంగా అతి వేగంతో డ్రైవింగ్ చేయడంతో పుల్లంపేట మండలానికి చెందిన అవారు గంగిశెట్టి కుమారుడు అవారు శివ శంకరయ్య అను వ్యక్తిని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలై, కాలి ఎముకలు విరిగడంతో పోలీసులు కేసును సిసి నంబర్ 134/2020 గా నమోదు చేయగా, నందలూరు కోర్టు నేరం రుజువు కాగా నిందితురాలికి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆరు నెలలు జైలు శిక్ష మరియు 1000/- రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా జడ్జ్ కె.లతా మాట్లాడుతూ ఎవరైనా నిర్లక్ష ధోరణితో వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

మిట్స్ కళాశాలలో డేటాబేస్‌పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ విభాగము వారు " నో - ఎస్.క్యూ.ఎల్, మాంగో డిబి మరియు స్కేలబుల్ ఈ - కామర్స్ సొల్యూషన్స్" పై హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నై కు చెందిన అల్టిమేట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ బి. ప్రభు మరియు చార్జిబి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ జి. నవీన్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా మరియు రిసోర్సు పర్సన్స్‌గా పాల్గొన్నారు. జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ మాంగో డిబి అనేది ఓపెన్ సోర్స్ డాక్యుమెంట్-ఆధారిత డేటాబేస్ అని, పెద్ద ఎత్తున డేటాను నిల్వ చేయడానికి రూపొందించబడింది అని అన్నారు. విద్యార్థులు ఈ నూతన టెక్నాలజి పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, కన్వీనర్ డాక్టర్ లోకేశ్వరన్, కో ఆర్డినేటర్ నందిని మరియు కృష్ణ వేణిలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం అప్పులు చేయడంలో అభివృద్ధి సాధించింది

మాజీ ఎమ్మెల్యే సాజన్ భాషా

విశాలాంధ్ర-మదనపల్లి: వైసీపీ ప్రభుత్వం అప్పులు చేయడంలో అభివృద్ధి సాధించిందని మాజీ ఎమ్మెల్యే సాజన్ భాషా అన్నారు. సోమవారం చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ మంజూరు కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పంచుకొని బాణసంచా కాల్చి ఉత్సవాల జరుపుకున్నారు. ఇప్పటికే రాష్ట్రం 12 లక్షల కోట్లు అప్పులు చేసి పిల్లల భవిష్యత్తును రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అన్ని కేసుల్లోనూ కడిగిన ముత్యంలో బయటకు వస్తారని అన్నారు. ఈ నెల 28 తర్వాత చంద్రబాబు మళ్ళీ ప్రజల్లోకి వచ్చి ప్రజా సమస్యల పైన పోరాడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగారపు నవీన్ కుమార్ చౌదరి నాదెండ్ల శివన్న షబ్బీర్ సంగం హరి నాథ్ కుమార్ నాగమణి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: నవాజ్ బాషా

విశాలాంధ్ర-రామసముద్రం: ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాషా తెలిపారు సోమవారం ఆయన రామసముద్రం మండలం లోని అరికెల పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు వైకాపా పార్టీకి అండగా నిలచి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి జడ్పిటిసి రామచంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు ఎంపీడీవో నారాయణస్వామి డిటి శ్రీనివాస్ ఈఓ పిఆర్‌డి సుధాకర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, గంగాధర్ నాయుడు, నందకుమార్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రమణారెడ్డి, డాక్టర్ ప్రకాష్, రాధారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, శివ నారాయణ స్వామి, కృష్ణప్ప పాల్గొన్నారు

ఆటోనగర్ నిర్మాణానికి స్థలం మంజూరు చేయించండి

- కలెక్టర్, ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన ఆటో కార్మికులు

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి పట్టణ పరిసర ప్రాంతాలలోని ఆటో కార్మికులు రాయచోటి ప్రాంతంలో ఆటోనగర్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కి సోమవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి రాయచోటి పట్టణంలో ఆటోనగర్ నిర్మించాలని పలుమార్లు అధికారులను అడిగినా పట్టించుకోలేదని కలెక్టర్ ఎమ్మెల్యేకు తెలిపారు. రాయచోటి పట్టణంలో చాలామంది ఆటో కార్మికులు ఉన్నారన్నారు. వీరందరూ ఒకే చోట ఉండి షాపులు ఏర్పాటు చేసుకునేందుకు అనుకూలమైన స్థలం కేటాయించా లన్నారు. దీంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లు అన్నమయ్య జిల్లాలో ఆటోనగర్ నిర్మాణానికి ఏపీఐఐసీ వారికి నివేదిక పంపి ఆటోనగర్ నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆటో కార్మికులందరూ ఒకేచోట ఉండి వ్యాపారాలు చేసుకోవడం ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఉంటుందని ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆటో కార్మికులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.

మరో మారు సీఎంగా జగన్మోహన్ రెడ్డి తథ్యం

శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-గుర్రంకొండ: మరో మారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని సోమవారం గోల్డెన్ ప్లాజా కళ్యాణ మండపంలో కార్యకర్త సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 20వేల గడపలు తొక్కానని మరో 30 వేల గడపలకు వెళ్లి పలకరిస్తానని జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో మహిళలు శాసనసభ్యులు ఎక్కడకు వెళ్లిన హారతులు పడుతున్నారని బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు ఈ ప్రభుత్వంలోనే మంచి జరిగిందన్నారు. ఇప్పటినుంచి వైఎస్ఆర్ కార్యకర్తలు ఓట్ల జాబితాపై దృష్టి సారించాలని, అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ఈ విషయాన్ని నాయకులు కార్యకర్తలు దృష్టిలో ఉంచుకొని ఓటర్ల జాబితా పై చేర్పులు మార్పులపై దృష్టి సారించాల న్నారు. ఈ కార్యక్రమంలో యోగేంద్ర జడ్పిటిసి సర్పంచ్ ముక్తియార్ ఆర్‌బికే చైర్మన్ జయ చంద్రారెడ్డి నాయకులు సుధీర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి గుర్రంకొండ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్ ఎంపిటిసి కదిరుల్ల ఎల్లుట్ల రాజగోపాల్ మరిమేకలపల్లి సర్పంచ్ మస్తాన్ రెడ్డి సచివాలయ కన్వీనర్ నాగేంద్ర ఎల్వి రమణ మార్కెట్ చైర్మన్ రవి నాయక్ నరసింహారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు పరికరాలు లేవని విధుల బహిష్కరణ

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసి

విశాలాంధ్ర-మదనపల్లి: మున్సిపాలిటీలో పారిశుధ్య పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు సోమవారం ఉదయం 5:30 నుండి విధులు బహిష్కరించడం జరిగింది గత సంవత్సరం నుండి పనిముట్లు లేవని పలుదఫాలు వినతి పత్రం ఇచ్చినా ఈనెల 6వ తేదీన స్పందనలో మున్సిపల్ కార్మికులకి పనిముట్లు ఇవ్వండి నేను పక్షంలో 20వ తారీఖున విధులు బహిష్కరిస్తామని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ మున్సిపల్ అధికారులు ఆ స్పందనలు ఇచ్చిన వినతి పత్రం కూడా చూడలేదు మా యొక్క సమస్యలు పరిష్కరించలేదని2005లో డ్రైనేజ్ క్లీన్ చేయడానికి పుష్కట్లు టెండర్ ద్వారా తీసుకురావడం జరిగింది. అవి మరమ్మతులకు లోనయ్యి కార్మికులే సొంత డబ్బులతో రిపేర్ చేపించుకుంటూ ఉన్నారు చాలా ఇబ్బందికరంగా ఉన్నాదని పలుతో పాలు కూడా తెలియజేయడం జరిగింది. కానీ పలుదఫాలు మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కర్మ చారి నేషనల్ చైర్ పర్సన్ తెలియ పరచడం జరిగింది. ఇంతవరకు పారిశుద్ధ కార్మికులకు విశ్రాంతి భవనం ఏర్పాటు చేయలేదు. ఏఈ శిరీష వచ్చి ఒక నెలలోపల మీ సమస్య పరిష్కరిస్తాము అని చెప్పడంతో కార్మికులం దరూ విధులకు హాజరవడం జరిగింది మా యొక్క సమస్యలు పరిష్కరిం చుకున్న పోతే విధులు బహిష్కరిస్తామనికు పోతామని కూడా తెలియజేశారు. ఒక కార్యక్రమంలో మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమలప్ప, మున్సిపల్ యూనియన్ నాయకులు, పృథ్వీరాజ్, మధు, వాసు, భాగ్యమ్మ, వరప్రసాద్, ఇంద్రాణి, గోపాల్, కార్మికులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి : అంతరాష్ట్ర దొంగలను మదనపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన నిందితుల వద్ద రూ. 8 లక్షల విలువైన 100 గ్రాముల బంగారం, 50,000 నగదు, ఒక బైకును సీజ్ చేశారు. అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టుకు సంబంధించి మదనపల్లి డిఎస్పీ కేశప్ప కార్యాలయంలో మీడియాకు డిఎస్పీ కేశప్ప, తాలూకా సీఐ సత్యనారాయణ, ఎస్ ఐ సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, మదనపల్లి పట్టణ పరిసర ప్రాంతాలలో ఇళ్లల్లో జరుగుతున్న వరుస చోరీలను నిరోధించే క్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లి డిఎస్పీ పోలిసు స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ నేతృత్వంలో స్పెషల్ పార్టీ బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించా మన్నారు. ఇందులో భాగంగానే గతంలో మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు మదనపల్లె పట్టణ పరిసర ప్రాంతాలలో ఇళ్లల్లో దొంగతనాల కేసులకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానం ఉపయో గించి కొన్ని నేరాలకు పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను గుర్తించడం జరిగిందన్నారు. వారిపై నిఘా పెట్టి మదనపల్లి పట్టణం మోతీ నగర్ కు చెందిన ఎస్ .షాహిద్ భాష (20), తమిళనాడు రాష్ట్రం గుడియాత్తం పట్టణానికి చెందిన ఎన్. అహ్మద్ భాష(31)లను మదనపల్లి పట్టణంలోని బసినికొండ సచివాలయం సమీపంలో అరెస్టుచేసి వారి వద్ద సుమారు 100 గ్రాముల బంగారు ఆభ రణాలు (చోరీ సొత్తు) మరియు 50వేల రూపా యలు నగదు, బైకును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇంకా ముఠాలోని ముగ్గురిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

ప్రతిభ పోలీసులకు రివార్డులు

ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు డిఎస్పి కేశప్ప క్యాష్ రివార్డులను ప్రకటించారు. నిందితులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన కానిస్టేబుల్ రాఘవరెడ్డి, శంకర, నరసింహులు, మహమ్మద్, దిలీప్, ప్రసాద్ నాయక్, శివ, రామ్మూర్తిలకు కేసరి వార్డులను అందజేసి ఎస్పికి నివేదించారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-గుర్రంకొండ: తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తో కలిసి 14 బూతు మరియు 21 బూత్‌లో ఇంటింటికి చంద్ర బాబు భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించారు. మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ మాజీ ఎంపీటీసీ అజాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇంటింటి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకే బలోపేతం చేయుటకు ప్రతి కార్యకర్త ముందుండి విజయకేతనం ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌస్ అహ్మద్ అబిద్ రామ్ తుల్లా తగిలి రమణ జమీర్ అహ్మద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఎస్పి ఆధ్వర్యంలో రాస్తారోకో

విశాలాంధ్ర-మదనపల్లి:మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బహుజన సమాజ్ పార్టీ మదనపల్లి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిం చారు. పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రాస్తారోకో నిర్వహిస్తున్న వారిని సబ్ కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ మాట్లాడుతూ 2008వ సంవత్సరములో అప్పటి ప్రభుత్వం ఎగువ కురవంకలో నివసించు పేదలైన వారికి ప్రభుత్వ ఇండ్లు మంజూరు చేసిందని ఇప్పటి వరకు ఎటువంటి సదుపాయాలు కల్పించలేదన్నారు. ఈ కారణంతో కాలనీలో ఏలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మదనపల్లి అధ్యక్షులు రమణ జిల్లా ఇన్చార్జి బాలాజీ మదనపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాసులు మహేష్ ప్రశాంత్ రెడ్డి మోహన్ హరి మరియు కాలనికి చెందిన మహిళలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర -మదనపల్లె: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతంటూ బీజేపీ కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ కొల్లె మనోహర గౌడ పేర్కొన్నారు. ఈనేపథ్యంలో సోమవారం స్థానిక బీటీ కళాశాలలో సిబ్బందితో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాలకు చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో మొక్కలు నాటినట్లు చెప్పారు. అలాగే కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఇందులోభాగంగా అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటా రు. వీటిని పరిరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలంటూ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు బర్నేపల్లె రవికుమార్, బాల సుబ్రమణ్యం యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి, ఆర్జేడీ బాబు, సిబ్బంది వెంకట శివారెడ్డి, శ్రీదేవి, శైలజ పాల్గొన్నారు.

దొరబాబుకు నివాళులర్పించిన నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం ముడుపుల వేముల గ్రామం రాణా వడ్డిపల్లెకు చెందిన తెలుగుదేశంపార్టీ పీలేరు మండల అధ్యక్షులు అప్పస్వామి తమ్ముడు దొరబాబు అనారోగ్యంతో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గ్రామానికివెళ్లి మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి బాబురెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీకర, ఎన్ అమరనాదరెడ్డి,పట్టణ అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి,కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర , భాస్కర, వసంతాల రాజా, రెడ్డిశేఖర, రెడ్డెప్ప రెడ్డి , మురళీ మోహన్,సూరి,విజయ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతోంది

విశాలాంధ్ర-పీలేరు : పీలేరులో ప్రకృతి వ్యవసాయ విభాగ సిబ్బంది తమ సొంత పొలాల్లో పండించిన కూరగాయలను పీలేరు వెలుగు ఆఫీస్ నందు సోమవారం అమ్మకానికి ఉంచారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో అధ్యక్షుడు పండెం సుకుమార్ రెడ్డి కోరిక మేరకు మరియు జాయింట్ కలెక్టర్ ఫర్ మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని ప్రతి మండలంలో కూడా సోమవారం ప్రకృతి వ్యవసాయ విభాగపు సిబ్బంది తమ సొంత పొలాలలో పండించిన కూరగాయలను అమ్మకానికి ఉంచాలని చెప్పారు. ఈ క్రమంలో పీలేరులో ఉంచిన స్టాల్లో ఉన్న కూరగాయలను వినియోగదారులు ఒక గంటలోపే కొనుక్కోవడం జరిగింది. ఇది శుభ పరిణామము అని ప్రకృతి వ్యవసాయ విభాగపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజరు రామకృష్ణ రాజు అన్నారు. ఇలాగే అవసరమైతే ప్రతిరోజు స్టాల్ ఉంచుతామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మణ్ రెడ్డి పీలేరు మాస్టర్ ట్రైనర్ సుధారాణి మార్కెటింగ్ విభాగపు అధికారులు మునీర, పవన్, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధి షావలి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

న్యూమోనియా లేని బాల్యం ఆశిద్దాం:డాక్టర్. చంద్రశేఖర్ నాయక్

విశాలాంధ్ర- పీలేరు : బాల్యం ప్రశాంతంగా ఊపిరి తీసుకోవాలంటే న్యూమోనియా లక్షణాలు మరియు తక్షణం తీసుకోవాల్సిన నివారణ చర్యలు పై ప్రతి తల్లి కి అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తల్లులకు గుర్తు చేశారు.సోమవారం పీలేరు పట్టణ గోపాల స్ట్రీట్ లో నిర్వహించిన "న్యుమోనియా - నివారణ చర్యలు అంశముపై తల్లులకు అవగాహన కార్యక్రమం తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు. న్యూమోనియా వ్యాధి ఐదు సంవత్సరాల పిల్లకకు సోకె ప్రమాదకరమైన వ్యాధి అని నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమని. తెలిపారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలని,పొగ,చలి తీవ్రతకు శిశువును సురక్షితంగా ఉంచాలని డాక్టర్ చంద్రశేఖర్ తల్లులకు జాగ్రత్తలు తెలిపి,పిల్లలకు ఆరోగ్యపరీక్ష లు నిర్వహించి అవసరమైన పిల్లలకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం భార్గవి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బెస్ట్ సీఎం ది జగన్

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ఆంధ్రప్రదేశ్‌కుబెస్ట్ సీఎం ఒక్కు జగన్మోహన్ రెడ్డి అని సింగల్ విండో అధ్య క్షుడు శ్రీధర్ రాయల్ అన్నారు. సోమవారం నాలుగో సచివాలయం నందు ఏర్పాటు చేసిన ఏపికి మళ్లీ జగన్ సీఎం ఎందుకు అనే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్, నరసింహులు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, ఆర్ బి కె చైర్మన్ నీళ్ల భాస్కర్, జెడ్పిటిసి సభ్యురాలు నిర్మల, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి తదితరులు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన వాటి ద్వారా ప్రజలు పొందుతున్న లబ్ధిని మరే రాష్ట్రంలో లేని విధంగా చేకూర్చారన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఎన్నుకోవడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, నాయకులు రిటైర్డ్ ఏఎస్ఐ శంకర, మదన్ మోహన్ రెడ్డి, ఆనంద, రాయుడు, మైనార్టీ నాయకులు సైఫుల్ల, చికెన్ మస్తాన్, షాహిద్, వెల్డింగ్ షబ్బీర్, మండల అధికారులు ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, సాదిక్ అహ్మద్, శ్యామ్, యు రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండరు పేరుతో

నిరుద్యోగుల్లో నిరాశ మిగిల్చిన జగన్ రెడ్డి

బాబుషూరిటీ-భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమంలో కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ల గారెడితో నిరుద్యోగులకు మోసం చేస్తూ యువత బతుకుల్లో అంధకారం, తీవ్ర నిరాశ మిగిల్చి,ఉపాధిలేక తప్పుదోవ పడుతున్న యువత జగన్ రెడ్డి కు ఓటు అన్న ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలని,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి యువతకు పిలుపు నిచ్చారు.ఆయన పీలేరు పట్టణంలోని బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆర్ టి సి నల్లగుట్ట తదితర ప్రాంతాల్లో పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంచారు. ఆయన రాకతో ప్రజలు, మహిళలు హారతులిచ్చి పూల వర్షం కురిపించారు. ఆయనమాట్లాడుతూ రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా అరాచకాలు, అన్యాయాలు,అక్రమ అరెస్ట్ లు రాష్ట్రాన్ని ఏలు తున్నాయని ప్రశ్నించిన వారిపై ఎదురు దాడులు జరుగుతున్నా యన్నారు. అక్రమకేసులు నమోదు చేయడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని, పథకం ప్రకారం ప్రతి పక్షాలను రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు, అరెస్ట్ లు చేస్తున్నారని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.ఆయన మాట్లాడుతూ వైకాపా వైఫల్యాలను, అవినీతిని ఎవరైతే గట్టిగా ప్రశ్నిస్తారో వారిని లక్ష్యంగా చేసుకొని ఏ దాడిలో పాల్గొనక పోయినా పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి అరెస్ట్ లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నాలుగున్నరేళ్లల్లో వైకాపా ప్రభుత్వం సాధించిన ఘన కార్యం కేసులు, కోర్టులు, జైలు,బెయిలు అన్న నినాదంతో ముందుకు పోతుందని,వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లో పడగొట్టిన ప్రజావేదిక సాక్షిగా చంద్రబాబు అరెస్ట్ వరకు రాష్ట్రంలో తరచూ విపక్షాలు,వారి కార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయని అందుకు ఆగిన అమరావతి సాక్ష్యంగా నిలిచిందని అన్నారు. 29వేలమంది రైతులు రాష్ట్ర రాజధాని కోసం స్వచ్ఛందంగా 35 వేల ఎకరాల భూములు సేకరించి నిర్మాణాలు చేపడితే బూడిదలో పోసిన పన్నీరులా మిగిల్చారని, రైతుల ఆవేదనలు, ఆర్తనాదాలు, ప్రభుత్వానికి పట్టావా అంటూ ప్రశ్నించారు. తెలుగుదేశంపార్టీ అధికారం రాగానే రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ, అన్నివిధాలుగా అదు కొంటుందని అన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో రైతులు ఉపయోగిస్తున్న 17.85 లక్షల పంపుసెట్లకు రోజుకు 9గంటలు ఉచిత విద్యుత్ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ-జనసేన నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభి మానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాని జయప్రదం చేశారు.

అబద్దాల కిషోర్ కు ప్రజలే బుద్ధి చెబుతారు

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

విశాలాంధ్ర-వాల్మీకిపురం:అబద్దాలతో ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికి ప్రయత్నిస్తున్న టీడీపీ ఇన్చార్జి కిషోర్ కుమార్ రెడ్డికి రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాసిరకం మద్యం, పీలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి విషయమై టీడీపీ ఇన్చార్జి కిషోర్ కుమార్ రెడ్డి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం ఏరులై పారడానికి ఆద్యుడు,కారకుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడే అన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఒక్క డిస్టలరీకు కూడా అనుమతి ఇవ్వలేదని, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న బూమ్ బూమ్ బీర్లు, ప్రెసిడెంట్ మెడల్ విస్కీ, గవర్నర్ రిజర్వ్ విస్కీ తదితర నాసిరకం మద్యానికి అనుమతులు ఇచ్చింది టీడీపీ ప్రభుత్వమే అన్నారు. అయితే కిషోర్ కుమార్ రెడ్డి వాస్తవాలను దాచిపెట్టి అబద్దాలతో సీఎం జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేస్తే ప్రజలు నమ్మడానికి గొర్రెలు కాదన్నారు. అంతేకాకుండా పీలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి విషయంలోనూ పచ్చి అబద్దాలను మాట్లాడుతున్నారన్నారు . రహదారి అభివృద్ధి పనుల గురించి కూడా చంద్రబాబు హయాంలోనే మంజూరయ్యాయని చెప్పడం కిషోర్ కుమార్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోందన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరితో స్వయంగా సంప్రదించి ప్రత్యేక వత్తిడి తీసుకువచ్చి ఈ రహదారి అభివృద్ధి పనులను మంజూరు చేయించిన సంగతి ప్రజలకు తెలుసునని, కిషోర్ కుమార్ రెడ్డి మాటలను చిన్నపిల్లాడు కూడా నమ్మే పరిస్థితి లేదన్నారు. రాబోవు ఎన్నికల్లో కిషోర్ కుమార్ రెడ్డి రాజకీయ జీవితానికి ప్రజలు చరమగీతం పాడడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు ఆనంద్, శివారుపల్లి సుధాకర్, యు. రమేష్ బాబు,శ్యామ్ పాల్గొన్నారు.

శివాలయాల్లో కార్తీక మాస పూజలు

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలం జ్యోతి గ్రామ సమీపంలో ఉన్న జ్యోతి సిద్ధవటేశ్వరస్వామి ఆలయంలో, సిద్ధవటంలోని శ్రీ కామాక్షిదేవి సిద్ధవటేశ్వర స్వామి ఆలయంలో, కపర్దీశ్వరస్వామి ఆలయంలో, కనుమలోపల్లె గ్రామ సమీపంలో ఉన్న శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వరస్వామి అష్టోత్తం శివలింగాలు మహా లింగేశ్వర ఆలయంలో శ్రీ నిత్యపూజస్వామి ఆలయంలో, మాధవరం-1లోని శ్రీ అమరలింగేశ్వర స్వామి ఆలయంలో మొదటి కార్తీక సోమవారంను పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కపర్దీశ్వర స్వామి ఆలయంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేసి నోములు నోచుకున్నారు. శ్రీ నిత్యపూజ స్వామి ఆలయం ఆవరణంలో నీలకంఠేశ్వర స్వామి. కపర్దీశ్వరస్వామి ఆలయాల్లో మహిళా భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. మరి కొందరు మహిళా భక్తులు నీటి గుండాల్లో తడి బట్టలతో స్నానాలు చేసి స్వామిని దర్శించుకొని నోములు నోచుకునే పూజలు చేశారు.

వైసిపిని ఆదరించండి: జివి

విశాలాంధ్ర- పీలేరు: వైసిపిని ఆదరించాలని మాజీ శాసనసభ్యులు జీవి. శ్రీనాథ రెడ్డి పేర్కొన్నారు.కట్టు కాలవ వీధి గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ జీవి శ్రీనాథరెడ్డితో పాటు తనయుడు వైఎస్ఆర్సిపి నాయకులు జీవి రాకేష్ రెడ్డి పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు ఎమ్మెస్ జావిద్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు హుమయూన్ వాలంటీర్లు గృహసారదులు తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

విశాలాంధ్ర -పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు హైకోర్టు పూర్తిగా బెయిల్ మంజూరు చేయడంతో పీలేరులో తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తూ కోటపల్లి క్రాస్ వద్ద భారీగా బాణాసంచా పేల్చి సంబరాలను జరుపుకున్నారు. అక్రమ కేసులు నిలబడవని చట్టమంటూ ఒకటి ఉంటుందని చట్టం తన పని తాను చేసుకో పోతుందని ఎప్పటికైనా న్యాయం, నిజమే గెలుస్తుందని తెలుగు తమ్ముళ్లు పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వ్యవసాయ సలహా మండలి సభ్యులు

విశాలాంధ్ర-పీలేరు: కలెక్టర్ గిరిశాను జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోనేటి పరశురాం కలిశారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ పీడి చంద్ర నాయక్ ను కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రైతులకు పెద్దపీట వేస్తు న్నారని వ్యవసాయ రంగానికి అనేక విధా లుగా రైతులకు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కొరకు వారికి రావలసిన ప్రయోజనాలను రాయితీలను తక్షణమే వ్యవసాయ అధికారుల చేత పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆయన కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు , వ్యవసాయ జిల్లా పిడికి ఆయన శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఏఎంసి డైరెక్టర్ చిన్న ఆక్కులప్ప పాల్గొన్నారు.

టీడీపీ భవిష్యత్‌కు గ్యారెంటీపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మేని ఫెస్టోలోని అం శాలను బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ పేరిట ఆ పార్టీ శ్రేణులు ఎర్రగుంట్ల పట్టణంలో వాడవాడలా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజ కవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపే శ్‌రెడ్డి ఆదేశానుసారం బూత్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిప రులు, శ్రేయోభిలాషులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి గడప తలుపు తట్టి ప్రజలను నేరుగా కలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు పార్టీ ప్రచు రించిన మేనిఫెస్టోలోని హామీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రతి ఇంటికి చేకూరనున్న ప్రయోజనాలను వివరిస్తు న్న తీరు ప్రజలను ఆకర్షిస్తోంది. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వ అసమర్థ, అరాచక విధానాలను ఎండగడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పురపాలిక పరిధిలోని పలు వార్డులలో ఈ కార్యక్రమం కొనసాగింది.

అగ్నిప్రమాదాల నివారణకు శిక్షణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : క్యాడెట్‌లలో స్నేహం, జట్టు కృషి, నాయ కత్వ లక్షణాలు పెంపొందించడం ఎన్.సి.సి క్యాంపుల యొక్క ప్రధాన ఉద్దేశం అని ఎన్.సి.సి 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాజ్ కుమార్ తాప అన్నారు. కడప నగరం లోని తెలుగు గంగా కాలనీలో నిర్వహించబడుతున్న 12వ కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో భాగంగా క్యాంపు డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల గురించి, వివిధ పరికరాలను ఉపయోగించి వాటిని ఎలా నివారించాలి అనే విషయం మీద అగ్నిమాపక సిబ్బంది వీరా రెడ్డిచే ఎన్.సి.సి క్యాడెట్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి అధికారు లు లెఫ్టినెంట్ మహేష్, రాజు పరేడ్ శిక్షకులు సుబేదార్ అశోక్, బిస్నోయ్, సి.ఎల్.రెడ్డి, జగదీష్, సమయ సింగ్ ఆఫీ సు సిబ్బంది సూపరింటెండెంట్ సరస్వతి, డేవిడ్, ఉమ, ప్రియ, రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మిట్ట మల్లే శ్వరస్వా మి ఆలయంలో సోమవారం అయ్య ప్ప, శివమాల దార ణ చేసిన భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీకమా సం తొలి సోమవారం పురస్కరించుకుని 4వ వార్డు కౌన్సిలర్, జెసిఎస్ కన్వీనరు పార్నపల్లె కిశోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనో హర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌ల చేతుల మీదు గా ప్రారంభించారు. కార్తీకమాసం లో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పుణ్యకార్యక్రమమని కిశోర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో అయ్యప్పలకు నిత్యాన్నదానం

విశాలాంధ్ర-గాలివీడు: కార్తీక మాసంలో అయ్యప్పస్వామి మాలదారులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవాభావం సంస్థ అధ్యక్షులు ఆర్యశంకర్ పేర్కొన్నారు. సోమ వారం గురుస్వాములతో కలిసి మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గాలివీడు పెద్దచెరువు కట్టపై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతీ రోజు విధిగా మధ్యాహ్నం భిక్ష అయ్యప్ప స్వామి మాలదా రులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ అన్నదానం కార్యక్ర మం కార్తీక మాసం పూర్తయ్యే వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డిప్యూటీ సీఎం అంజాద్ బాష, జడ్పీ చైర్మన్ ఆకెపాటి అమర్ నాద్ రెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు సురేష్ బాబులు సోమవారం నగరంలోని డిప్యూటీ సీఎం కార్యాల యంలో మీడియా సమావేశం అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ భారత దేశంలోనే ఏ పార్టీ చేయని విధంగా సామాజిక న్యాయం చేశారని తెలిపారు. కులాలు, మతాలు చూడకుం డా అన్ని వర్గాల ప్రజలకు పదవులు కట్టబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఆసరా పేరుతో కులవృత్తుల వారికి వారికి సంబంధించిన కులవృత్తులు పరికరాలు ఇచ్చి వాళ్ళని అవమానపరిచినట్లేనని తెలిపారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలనే ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ అనేక సౌకర్యాలు కల్పించి వారు చదువుకు తోడ్పడ్డా రని తెలిపారు. ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక అడుగు ముందేసి చదువుకు కావలసిన అమ్మ ఒడి విద్య కానుక విద్య దీవెన అనేక పథకాలు పిల్లల చదువుకోసమే ఏర్పా టు చేశారని తెలిపారు. మళ్లీ జగనే మనకు ముఖ్యమంత్రి కావాలని ఉద్దేశంతో సామాజిక మంత్రులు నాయకులు అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఎక్కడ చూసినా ప్రజలు జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, వేర్ హౌస్ చైర్మన్ కరిముల్లా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, జయ చంద్రారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ధర్నా

విశాలాంధ్ర-పులివెందుల: దీర్ఘకాలింగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. అంగన్‌వాడి వర్కర్స్అండ్‌వెల్ఫేర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తం గా ఇచ్చిన పిలుపుమేరకు అంగన్‌వాడీలు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో తమ సమస్యలు పరిష్క రించాలని కోరుతూ అనేక మార్లు ప్రభుత్వానికి విన్నవించా మన్నారు. తమ విన్నపాన్ని ఖాతరు చేయకపోవడంతో తాము నిరసన కు పూనుకు న్నామన్నారు. యూనియన్ నాయకులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో మంత్రి ఇచ్చిన హామీ ఇంత వరకు నెరవేరలే దన్నారు. ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా అంగీకరించాలని వారు కోరారు. తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో తాము నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిఐటియు అంగన్‌వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి సలీమ, మండల నాయకురాలు స్వప్న, కళ, మమత,, శ్రీలత, జ్యోతి, సుధ, లక్ష్మిదేవి, సుజాత, అపర్ణ, వెంగమ్మ, వెంకటలక్ష్మి, బిందు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం శాఖా గ్రంథాలయం సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగింపు సమావేశంలో వ్యాసరచన, చిత్రలేఖ నం, వక్తృత్వపు,మరియు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్ధిని, విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ మరియు కన్సో లేషన్ బహుమతులు ఇవ్వడం జరిగినది. ముఖ్య అతిథులుగా డీపీఓ డి.ప్రభాకర్ రెడ్డి, ఈఓపీఆర్‌డీ పులి రామ్ సింగ్, ఎంపీడీవో జవహర్ బాబు, ఎం.ఈ.ఓ శంకర య్య, జడ్పీ.హెచ్ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీరాములు, ఉపాధ్యా యులైన డాక్టర్ హరి కొండయ్య, బి రామలింగరాజు, వెంక టసుబ్బయ్య, జల జాక్షి ,రాజేష్, పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు, అధికారిని లక్ష్మి పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశం

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు లోని గ్రంథాల యము నందు సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాల య అధికారి రవిశంకర్ రాజు మాట్లాడుతూ 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, సర్పంచ్ జంబు సూర్యనారాయణలు హాజరు కావడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, గ్రంథాలయాలను సద్వినియో గం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విజ్ఞాన వేదిక అధ్యక్షులు, ఉపాధ్యాయులు రౌఫ్ భాష, కృపా నందం, లక్ష్మీనారాయణ, అన్నమాచార్య మరియు గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఈఓ

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రం పెద్దూరు లోని బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పను లను దేవాదాయ శాఖ ఈఓ కొండారెడ్డి పరిశీలించారు. సోమవారం గాలివీడులో పర్యటించిన ఆయన శ్రీవారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఈఓ మాట్లాడుతూ ఆలయానికి రంగులద్ద డం పనులు చివరి దశలో వున్నందున ఉత్తరాయణం మొదలైన వెంటనే విగ్రహప్రతిష్ఠ మోహోత్సవ కార్యక్రమా నికి శ్రీకారం చుట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు.అనంతరం గండి మడుగు ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న కార్తీక మాసపు ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు హరికృష్ణ, వీరారెడ్డి, రిషికేష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు ఇచ్చిన ఏఐటియుసి, సిఐటియు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అంగన్ వాడీ లకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే డిసెంబర్ 8న శుక్రవారం ఉదయం నుంచి నిరవధిక సమ్మె చేపడతామని ఏఐటియుసి ఎపి అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి,కో కన్వీనర్ నంద్యాల సరోజమ్మ,జి పద్మావతి, వై జయలక్ష్మి , సిఐటియు నాయకురాలు రమాదేవి తదితరులు కలిసి సోమవారం ఐసిడిఎస్ అధికారిణి గ్రేడ్-1 సూపర్ వైజర్ ప్రవలిక చేతికి నిరవధిక సమ్మె నోటీసు అందజేశారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-గాలివీడు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండలకేంద్రం లోని స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 56వ గ్రంథాలయ వారోత్సవా లలో భాగంగా సర్పంచ్ లక్ష్మీదేవమ్మతో కలిసి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నా రు.అనంతరం వారు ప్రసంగిస్తూ విద్యార్థు లు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని వారి లక్ష్యసాధనకు వార్త పత్రికలు, వార పత్రికలు, ప్రముఖ మేగజైన్లు ప్రముఖుల జీవిత చరిత్రలు వంటివి తెలుసుకోవ డానికి పుస్తకపఠనం ఎంతగానో సహకరి స్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భం గా వ్యాసరచన, చిత్రలేఖనం, వంటి వివి ధ పోటీ పరీక్షల లో గెలుపొందిన విద్యార్థి ని విద్యార్థులకు ఆయన బహుమ తులు ప్రధానం చేయడం జరిగింది. ఈకార్యక్ర మంలో లైబ్రేరియన్ రామచంద్ర నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనివాసు లరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాట్యూటీ, పెన్షన్ అమలు, ఇతర సమస్య లు పరిష్కారం చెయ్యాలని కోరుతూ డిశంబర్ 8 నుండి నిర్వహించే నిరవధిక సమ్మె ను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ, నాయకులు ఎం రమేష్, భారతి కుమారి, ప్రభావతి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర-లింగాల: ముఖ్యమంత్రి జగన్‌తోనే సంక్షేమం సాధ్యమని ఎంపీపీ రమాదేవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం సోమవారం లింగాల పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేదల సంక్షేమం కోసం అహర్నిశల పాటుపడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగన్‌ను గెలిపించుకోవాలని కోరా రు. కార్యక్రమంలో సర్పంచు దస్తగిరమ్మ, మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, నాగేంద్ర కుమార్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మల్లికార్జు నరెడ్డి, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.